శ్రీరామనవమి వేడుకలో పుస్తెలతాళ్ల చోరీ

ఎదులాపురం, ఏప్రిల్ 6 : మహిళల మెడలో నుంచి పుస్తెలతాళ్లు దొంగతనం జరిగిన ఘటన ఆదిలాబాద్ పట్టణంలో తెర్పెల్లి రామాలయంలో జరిగింది. తెర్పెల్లికు చెందిన ఠాకూర్ నర్మద, మావలకు చెందిన బరపటి సుమ తెర్పెల్లి బ్రాహ్మణ్ సమాజ్ రామాలయంలో శ్రీరామనవమి వేడుకలకు వచ్చారు. పూజలు చేసిన అనంతరం భోజనానికి క్యూలైన్‌లో నిలుచున్నారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. అనంతరం గమనించుకోగా ఠాకూర్ నర్మద నుంచి రెండు తులాల బంగారు పుస్తెలతాడు, బరపటి సుమ మెడలో నుంచి 18 గ్రాముల పుస్తెల తాడును గుర్తు తెలియని మహిళలు దొంగలించారు. బాధితులు వేర్వేరుగా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ బీ.సునీల్ కుమార్ తెలిపారు. తెలిసింది. సీసీ ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలిస్తున్నట్లు తెలిసింది.

300 గ్రాముల గంజాయి స్వాధీనం

- నలుగురిపై కేసు

ఏదులాపురం, ఏప్రిల్ 6 : ఆదిలాబాద్ పట్టణంలోని ఖనాపూర్ చెరువు కట్ట వద్ద నలుగురు గంజాయి సేవించడంతో పాటు విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో అక్కడికి వెళ్లి వారిని పట్టుకున్నామని వన్ టౌన్ సీఐ బీ.సునీల్ కుమార్ తెలిపారు. పట్టణానికి చెందిన షేక్ కలీం ఉద్దీన్, అలాలి ఆనంద్, అజరుల్లా ఖాన్, షేక్ ఫరూఖ్‌పై ఎస్ఐ ఎస్.అశోక్ కేసు నమోదు చేసి రిమాండ్ చేయగా రోషన్(పరారీ)లో ఉన్నట్లు సీఐ తెలిపారు. వారి వద్ద నుంచి 300 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకోగా, ద్విచక్ర వాహనం, నాలుగు సెల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా నా యొక్క క్లయింట్ అనగా శ్రీ జలాలుద్దీన్ తండ్రి నూర్ మహమ్మద్, నివాసము: కొలిబండా, కస్బా, ద్యాగవాడ, నిర్మల్ టౌన్, జిల్లా నిర్మల్ గారు ఇ.నెం. 6-4-175/38, Vide Regd. Sale Doc. No. 6212/2018, తేదీన: 15-10-2018 ద్వారా పొందియున్నారు. ఇట్టి ఇంటి డి.సి.బి. బ్యాంక్ లోను పొందుటకు ధరఖాస్తు పెట్టినారు. ఎవరైనా అభ్యంతరము ఉన్నచో 7 రోజులలో ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు అని తెలియజేయు చున్నాము.

సం/- డాక్టర్ ఎస్.లింగయ్య,
న్యాయవాది, గొల్లపేట్, నిర్మల్ టౌన్
సెల్:9912604136

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

By this deed, the under signed KURME PEDDA RAJANNA S/o. KURME PEDDA RAJANNA, R/o. H.No. 2-10/2, Kalwa Village, Dilawapur Mandal, Dist: Nirmal. Telangana 504106, have Changed My Name to SEEDI RAJANNA S/o. SEEDI RAJANNA For All Future Purpose

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, కరీంనగర్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

చలివేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

బోథ్, ఏప్రిల్ 6 : సొనాల మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎప్పుడూ పేదల పక్షాన నిలబడుతుందన్నారు. వేసవి కాలంలో ప్రజల కోసం కార్యకర్తలు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సదానందం, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తుడుందెబ్బ మహాసభలను జయప్రదం చేయండి

కర పత్రాలు విడుదల చేస్తున్న తుడుందెబ్బ నాయకులు

ఇచ్చోడ, ఏప్రిల్ 6 : ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర మహా సభలను ఈ నెల 12, 13, 14వ తేదీల్లో నిర్వహించనున్నట్లు రాష్ట్ర కో కన్వీనర్ గొడం గణేశ్ తెలిపారు. ఆదివారం సిరికొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహాసభల కర పత్రాలను విడుదల చేశారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలంలోని కుమ్రం భీం యుద్ధ భూమి జోడేఘాట్‌లో నిర్వహిస్తామని, ఆదివాసీలు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు కుమ్ర యాదవ్‌రావ్, రిమ్మ సార్మేడి పెం దుర్ అమృత్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెట్టి మనోజ్, ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సలాం వరుణ్, డివిజన్ ఉపాధ్యక్షులు ఆత్రం గణపతి, తొడసం ప్రకాశ్, సిడాం మహదు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో ముదిరాజ్‌లు సత్తా చాటాలి

జెండా ఆవిష్కరిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

ఎదులాపురం, ఏప్రిల్ 6 : రాష్ట్రంలో అత్యధిక సామాజిక వర్గంగా ఉన్న ముదిరాజులు రాజ్యాధికారం లక్ష్యంగా ముందుకు సాగుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చాటాలని ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షుడు ధారవేణి రాము, ప్రధాన కార్యదర్శి దార్వ రవి, కోశాధికారి బొజ్జ సంతోష్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని శాంతినగర్ రస్తాలో ముదిరాజ్ సంఘం జెండావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలో సైతం అధిక జనాభా కలిగిన ముదిరాజులు రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తగినన్ని కౌన్సిలర్ స్థానాలను గెలుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముదిరాజులు మరింత ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఉగాది నుంచి ప్రారంభమైన జెండా ఆవిష్కరణ కార్యక్రమం జూన్ వరకు నిరంతర ప్రక్రియగా సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత పోలీస్ సమాజ్ జాతీయ కార్యవర్గ సభ్యులు నారాయణ, మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలేంద్ర శివయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బొజ్జ నారాయణ, నాయకులు బొమ్మెన లక్ష్మన్న, నగేశ్, రాజేశ్, వెంకటి, పోచన్న పాల్గొన్నారు.

ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడికి సన్మానం

నార్నూర్, ఏప్రిల్ 6 : నూతనంగా ఎన్నికైన ఆదివాసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పెందోర్ సంతోష్‌ను గాదిగూడ మండలంలోని లోకారి(కే)గ్రామంలో ఆదివాసీ నాయకులు, యువకులు ఆదివారం శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం మండలాధ్యక్షుడు పెందోర్ మధు,జిల్లా హ్యూమన్ రైట్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి మరప గంగారామ్, ఎస్ఎఫ్ఐ మండలాధ్యక్షుడు కుమ్రం మధు, భీంరావు, లింగు, బాజీరావు, సంతోష్, విజయ్, జగ్గనాథ్, కృష్ణ, మారుతి, మాణిక్, సాగర్ తదితరులున్నారు.

పర్ధన్ కులస్తులు ఐక్యంగా ఉండాలి

అకోలిలో మాట్లాడుతున్న పర్ధన్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు దుర్వే నగేశ్

జైనథ్, ఏప్రిల్ 6 : ఆదిలాబాద్ జిల్లాలోని ఆయా గ్రామాల్లోని పర్ధన్ కులస్తులు ఐక్యంగా ఉండి, రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా ఎదగాలని పర్ధన్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు దుర్వే నగేశ్ అన్నారు. ఆదివారం మండలంలోని అకోలి గ్రామంలోని పర్ధన్ సమాజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పర్ధన్ కులస్తులకు ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేసి ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను పర్ధన్ కుటుంబాలకు వచ్చే విధంగా చూడాలన్నారు. ఎంపీ, ఎమ్మెల్యేకు పోటీ చేసే విధంగా తాము అన్ని జిల్లాలో కార్యచరణ రూపొందిస్తున్నామన్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని కెస్లాపూర్ సంఘటనకు పాల్పడ్డ నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో పర్ధన్ సమాజ్ మండలాధ్యక్షుడు కోవ ప్రభాకర్, కార్యదర్శి పెందుర్ దిలీప్, భోరజ్ అధ్యక్షుడు ఆత్రం దిలీప్, నాయకులు గెడం ప్రమోద్, నైతం గణేశ్, మెస్రం దత్తు, దుర్వే అభిమాన్, పర్ధన్ కులస్తులు పాల్గొన్నారు.

14న అంబేద్కర్ జయంత్యుత్సవాలు

అంబేద్కర్ జయంతి ఉత్సవాల పోస్టర్లను విడుదల చేస్తున్న నాయకులు

ఉట్నూర్ రూరల్, ఏప్రిల్ 6: ఈ నెల 14న ఇంద్రవెల్లి మండల కేంద్రంలో నిర్వహించనున్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు విజయవంతం చేయాలని మాల మహానాడు ఆఫ్ ఇండియా జాతీయ ప్రధాన కార్యదర్శి దాసండ్ల ప్రభాకర్ అన్నారు. ఆదివారం దంతన్‌పెల్లి గ్రామంలో ఇంద్రవెల్లి అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ కమిటీ సభ్యులతో కలిసి జయంతి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఇంద్రవెల్లిలో జరిగే జయంతి ఉత్సవాలకు ప్రతి ఒక్కరూ తరలిరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంద్రవెల్లి అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షుడు సోంకాంబ్లే మనోహర్, ప్రధాన కార్యదర్శి వాగ్మారే కామరాజ్, ఉపాధ్యక్షుడు శివరాజ్ పవార్, రాజవర్ధన్ మస్కే, ఉట్నూర్ అంబేద్కర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కాంబ్లే ప్రజ్ఞశీల్, గ్రామ నాయకులు ముబిన్, షరీఫ్, గంగాధర్, డొల్కల యేసు, మేకల రాజన్న, అజ్మీరా సురేశ్, అయిత అనిల్ తదితరులు ఉన్నారు.

ఆదిలాబాద్‌లో శోభాయాత్రలో భక్త జన సందోహం..

సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ఖానాపూర్‌లో పాల్గొన్న జాన్సన్ నాయక్

కమనీయం రాములోరి కల్యాణం

శ్రీ రామ నవమి వేడుకలను ఆదివారం ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లోని అన్ని మండలాల్లో కనుల పండువగా నిర్వహించారు. శ్రీరామ, హనుమాన్, వైష్ణవ, తదితర ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి.

బైంసాలో శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు

నమస్తే నెట్‌వర్క్, ఏప్రిల్ 6 : జిల్లా కేంద్రంలోని వివిధ ఆలయాల్లో శ్రీరామ కల్యాణ వేడుకల్లో మాజీ మంత్రి జోగురామన్న పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆదిలాబాద్ పట్టణంలో ప్రసిద్ధ రామాలయలను దర్శించుకున్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని ఓల్డ్ హౌసింగ్ బోర్డ్ కాలనీలోని రామాలయం, ఆదిలాబాద్ రూరల్ మండలంలోని చాందా(టీ) గ్రామంలోని రామాలయం, తిర్పెల్లిలోని పురాతన రామాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదిలాబాద్‌లోని ఎంప్లాయీస్ కాలనీలో రామ మందిరం నిర్మాణం కోసం సనాతన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. గోపాలకృష్ణ మఠం నుంచి శ్రీరాముడి శోభాయాత్రకు ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఎంపీ జి.నగేశ్, ఎస్పీ అఖిల్ మహాజన్ హాజరై ప్రారంభించారు.శోభాయాత్ర ఉత్సవ సమితి అధ్యక్షులు రాళ్ల బండి మహేందర్,సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. జైనథ్ ఉమ్మడి మండలంలోని భోరజ్, పిప్పర్‌వాడ గ్రామాల్లోని వేడుకల్లో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పాల్గొని పూజలు చేశారు. బేల మండల కేంద్రంతోపాటు మసాల, గూడ, డోప్టాల తదితర గ్రామాల్లోని రామాలయాల్లో వేడుకలు నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రమోద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బోథ్ మండల కేంద్రంలో నిర్వహించిన శోభాయాత్రను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంభించారు. అనంతరం శోభాయాత్రలో యువకులతో కలిసి నృత్యాలు చేశారు. నేరడిగొండ మండల కేంద్రంతో పాటు తేజాపూర్, వడూర్, వాంకిడి, కుమారి, తర్నం, బుగ్గారం, తదితర గ్రామల్లోని హనుమాన్ ఆలయాల వద్ద వేడుకలు నిర్వహించారు. నేరడిగొండ శబరిమాత ఆలయం, చించోలి హనుమాన్ మందిరాల వద్ద నిర్వహించిన వేడుకల్లో బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పాల్గొన్ని పూజలు చేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులున్నారు. భీంపూర్ మండలంలోని కరంజి(టీ) అంతర్గాం తదితర గ్రామాల్లో వేడుకలను నిర్వహించారు. బోథ్ మండలకేంద్రం సమీపంలోని పెద్దార్ల గుట్ట హనుమాన్ మందిరంలో వేడుకల్లో ఆదిలాబాద్ ఎంపీ నగేశ్ పాల్గొని పూజలు చేశారు. ఉట్నూర్ డివిజన్ కేంద్రంలోని శ్రీసాయి గురుదత్త ఆలయంలో ఆదివారం నిర్వహించిన సీతారాముల కల్యాణం కనుల పండవగా జరిగింది. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, బీజేపీ నాయకుడు రితేశ్ రాథోడ్, ఉట్నూర్ ఏఎస్పీ కాజల్, సీఐ మొగిళి దంపతులకు, అధికారులు, నాయకులు పాల్గొని పూజలు చేశారు. ఇంద్రవెల్లి మండలకేంద్రంలోని బజార్‌గల్లీలోని హనుమాన్ ఆలయంతో పాటు పలు గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు. గాదిగూడ, నార్నూర్ మండలాల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. తాడిహత్నూర్, నార్నూర్ గ్రామాల్లో శోభాయాత్రలను నిర్వహించారు.

నిర్మల్ జిల్లాలో..

నిర్మల్ జిల్లా కేంద్రంలో శ్రీరామ నవమి సందర్భంగా హిందూ వాహిని, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో దేవర కోట ఆలయం నుంచి శ్రీరామ వీర హనుమాన్ శోభాయాత్రను నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఎస్పీ జానకీ షర్మిల, ఏఎస్పీలు రాజేశ్ మీనా, ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. పట్టణంలోని శాంతినగర్ హౌసింగ్ బోర్డు కాలనీ, బాగులవాడ, బ్రహ్మపురి కాలనీల్లోని ఆలయాల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. లక్ష్మణచాంద మండల కేంద్రంతో పాటు పీచర, చామన్‌పెల్లి, వడ్యాల్ గ్రామాల్లోని సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. సారంగాపూర్ మండలంలోని జామ్ పట్టాభిరామాలయం, స్వర్ణలోని రామాలయాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. నర్సాపూర్ (జీ) మండల కేంద్రంతో పాటు రాంపూర్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు గ్రామానికి చెందిన ముస్లింలు నిమ్మరసం పంపిణీ చేశారు.

బైంసాలో ఘనంగా శోభాయాత్ర

బైంసా పట్టణంలో శ్రీరామనవమికి శోభాయాత్రకు పోలీసుల అనుమతి లేకపోవడంతో హిందూవాహిని నాయకులు హైకోర్టును ఆశ్రయించి ఎట్టకేలకు నిబంధనలతో కూడిన శోభాయాత్రకు అనుమతి పొందారు. పట్టణంలోని పురాణాబజార్‌లోని గోశాలలో రాముని విగ్రహానికి ఎంపీ నగేశ్, ఎమ్మెల్యే రామరావు పటేల్, ఎస్పీ జానకీ షర్మిల, ఏఎస్పీ అవినాశ్ కుమార్, పలువురు ప్రముఖులు ప్రత్యేక పూజలు చేసి శోభాయాత్రను ప్రారంభించారు.అక్కడి నుంచి దాస్ హనుమాన్, గణేశ్ నగర్, కుబీర్ అడ్డా, బస్టాండ్, శివాజీ చౌక్ మీదుగా శ్రీరామ నామాన్ని జపిస్తూ రామ్‌లీల మైదానం వరకు సాగింది. వివిధ సంఘాలు, వ్యాపారుల ఆధ్వర్యంలో భక్తులకు పులిహోర, మజ్జిగ, తాగునీరు అందజేశారు. ఎస్పీ జానకీ షర్మిల, ఏఎస్పీ అవినాశ్ కుమార్, పట్టణ సీఐ గోపినాథ్ ఆధ్వర్యంలో 300 మంది పోలీసులకు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సాయిబాబా గుట్ట ఆలయం, గోపాల కృష్ణ మందిరం, రామగుట్ట, పలు పాఠశాల్లో వేడుకలు నిర్వహించారు. ముథోల్‌తో పాటు ఆష్టా, బ్రాహ్మణ్‌గావ్, గన్నోరా తరోడాలో వేడుకలు జరిగాయి. ముథోల్ శోభాయాత్రలో ఎమ్మెల్యే రామారావు పటేల్ పాల్గొన్నారు. కుంటాలలో వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం, పురాతన శ్రీకృష్ణ మందిరం, కల్లూరులోని దత్త వెంకట సాయి మందిరంలో వేడుకలు నిర్వహించారు. తానూర్ మండల కేంద్రంలో హిందూ వాహిని, బీజేపీ ఆధ్వర్యంలో శోభయాత్ర నిర్వహించారు. ఖానాపూర్ పట్టణంలోని శ్రీరాంనగర్, మస్కాపూర్, గోసంపల్లె, పాతఎల్లాపూర్, తర్లపాడ్‌లో వేడుకల్లో బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ పాల్గొని పూజలు చేశారు. పెంబి మండలంలోని తాటిగూడ జగదాంబ దేవి ఆలయం, లోతోర్యతండాలో వేడుకల్లో జాన్సన్ నాయక్ పూజలు చేశారు. దస్తురాబాద్ మండలంలోని పెర్కపల్లె గ్రామంలోని హన్‌మాన్ ఆలయంలో రేవోజీపేటలోని సీతారామలయంలో వేడుకల్లో జాన్సన్ నాయక్ పూజలు చేశారు. రేవోజీపేటలోని హరిహర క్షేత్రంలోని శ్రీ సీతారామలయంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ పూజలు చేశారు. దేవునిగూడెం, మున్యాల, పెర్కపల్లెల్లోని ఆలయాల్లో వేడుకలను నిర్వహించారు.

ఉట్నూర్ : పూజలో పాల్గొన్న ఏఎస్పీ కాజల్

నిర్మల్‌లో శోభాయాత్రను ప్రారంభిస్తున్న నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే

- అక్రమ కేసులకు భయపడేది లేదు
- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

అభయ ఆంజనేయ స్వామి ఆలయం వద్ద షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

తాంసి, ఏప్రిల్ 6 : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు మోసం చేసి గద్దెనెక్కిందని, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మండలంలోని పొన్నారి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా హైమాస్ట్ లైటును స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బోథ్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులపై పెడుతున్న కేసులుపై వడ్డీతో పాటు తిరిగి చెల్లిస్తామని హెచ్చరించారు. ఇప్పటికిప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు పెడితే ఎన్ని సీట్లు వస్తాయనే విషయం తెలుసుకొని కాంగ్రెస్ నాయకులు తప్పుడు కేసులు పెట్టి పార్టీ శ్రేణులను భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. అనంతరం అభయ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేసి రూ.5 లక్షల నిధులతో షెడ్డు నిర్మాణాన్ని కమిటీ సభ్యులతో కలిసి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం శ్రీరామనవమి సందర్భంగా బైక్ ర్యాలీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ వినోద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమణ, మాజీ వైస్ ఎంపీపీ ముచ్చ రేఖ రఘు, మాజీ సర్పంచ్ అండె అశోక్ నాయకులు అక్షయ్ కుమార్, కేదారేశ్వర్ రెడ్డి, ఆనంద్, అరుణ్ కుమార్, మహేందర్, మలపతి అశోక్, లక్ష్మీపతి, సాయినాథ్, ఉత్తం, సురేష్, కమిటీ సభ్య కమిటీ సభ్యులు లింగన్న, వెంకన్న, పొచ్చన్న పాల్గొన్నారు.

కార్మికులు పోరాటాలకు సన్నద్ధం కావాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్

బీటీ రణదివే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

ఏదులాపురం, ఏప్రిల్ 6 : బీటీ రణదివే స్ఫూర్తితో సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం పోరాటాలకు కార్మికులు సన్నద్ధం కావాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమర యోధుడు, సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షుడు బీటీ రణదివే వర్ధంతి సీఐటీయూ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్వాతంత్ర్యోద్యమంలో ఎన్నోపోరాటాలు చేశారని, 1970లో సీఐటీయూ వ్యవస్థాపక అధ్యక్షుడిగా ఎన్నో కార్మికోద్యమాలు సమ్మెలకు నాయకత్వం వహించారని గుర్తు చేశారు. ఆయన స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.నవీన్ కుమార్, నాయకులు రేసు సురేందర్, దశాంత్, పొచ్చన్న, వినిత్, చరణ్, పాల్గొన్నారు.

బీటీ రోడ్డుకు మరమ్మతులు చేయరూ..

కదిలి రోడ్డుపై గుంతలను మొరంతో పూడ్చివేసిన గ్రామస్తులు

దిలావర్‌పూర్ ఏప్రిల్ 6 : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీటీ రోడ్లకు మరమ్మతులు (రెన్యువల్) కరువయ్యాయి. రోడ్లు, ఇతర సమస్యల గురించి పట్టించుకునే వారు లేరు. దిలావర్‌పూర్ మండలంలోని కదిలి, మాడెగాం గ్రామాలను కలుపుతూ, నర్సాపూర్(జీ) మండలంలోని కుస్లీ గ్రామం వరకు బీటీ రోడ్డును ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఈ రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో మోటారు సైకిళ్లు ఇతర వాహనాలు నడపడం కష్టంగా మారింది. దీంతో కుస్లీ నుంచి కదిలికి వెళ్లే రోడ్డుపై స్థానికులే మొరం పోసి గుంతలను పూడ్చివేశారు.

కుస్లీ వద్ద బీటీరోడ్డుపై మొరం వేసిన స్థానికులు

హిందూ ఉత్సవాలపై ఆంక్షలు సరికాదు

- ఎంపీ నగేశ్, ఎమ్మెల్యే రామారావు పటేల్

మాట్లాడుతున్న ఆదిలాబాద్ ఎంపీ నగేశ్

బైంసా, ఏప్రిల్, 6 : హిందూ ఉత్సవాలపై రాష్ట్ర ప్రభుత్వం ఆంక్షలు విధించడం సరికాదని ఎంపీ నగేశ్, ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. ఆదివారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శోభాయాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడారు. ప్రతి సంవత్సరం ఈ శోభాయాత్ర కోసం హిందూ వాహిని నాయకులు పండుగ నిర్వహించాలంటే హైకోర్టు అనుమతి తీసుకుంటామన్నారు. ఏ ప్రభుత్వాలైనా ఇలాంటి చర్యలకు పూనుకోవద్దన్నారు. హిందూవాహిని కార్యకర్తలు పండుగల విషయంలో ఎంతో కష్టపడుతున్నారని అభినందించారు.

బీఆర్ఎస్ నాయకురాలి పరామర్శ

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న పడకంటి రమాదేవి

కుంటాల, ఏప్రిల్, 6 : మండలంలోని అంబుగాంకు చెందిన కంటెల సుదర్శన్ పటేల్ తల్లి లక్ష్మీబాయి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యురాలు పడకంటి రమాదేవి ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతికి గల కారణాలను తెలుసుకొని సంతాపాన్ని ప్రకటించారు. ఆమె వెంట నాయకులు శ్రీకాంత్, ఎర్రన్న, గ్రామస్తులు ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ

కుంటాల, ఏప్రిల్, 6 : కుంటాల మండలంలోని కల్లూరు శ్రీ దత్త వెంకట సాయి ఆలయ పరిసరాల్లో గుప్తా మహారాజ్ ఆలయ నిర్మాణానికి ఆదివారం ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పూజారి బబ్రు మహారాజ్, నాయకులు జీవీ రమణరావు, వెంగల్ రావు, నవీన్, చిన్నా రెడ్డి, గుడ్డేటి గంగాధర్, సుధాకర్, సుదర్శన్ పటేల్, సిందే దిగంబర్ పటేల్, జక్కుల గజేంధర్, తదితరులు ఉన్నారు.

బస్సులో పోగొట్టుకున్న పర్సు అందజేత

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 6 :ఆర్టీసీ బస్సులో మర్చిపోయిన పర్సును అందించి నిజాయితీని చాటుకున్నాడు. ఆ కండక్టర్ .. వివరాల్లోకి వెళ్తే నిర్మల్ నుంచి బైంసా వెళ్తున్న ఆర్టీసీ బస్సులో ఓ మహిళ రాంపూర్ వరకు ప్రయాణించి పర్సు మరిచిపోయి బస్సు దిగి వెళ్లిపోయింది. దీన